# వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ
# (ATMA)

EMPTY PAGE

# వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ATMA)

విస్తరణ సంస్కరణల(ATMA) పథకము ఆంధ్రప్రదేశ్‌లో గల 13 జిల్లాల్లో అమలులో ఉన్నది. దీనికై కేంద్ర మరియు రాష్ట్ర వాటాలు, వ్యవసాయ విస్తరణ మరియు సాంకేతికపై జాతీయ మిషన్ (NMAET) మరియు వ్యవసాయ విస్తరణపై ఉపమిషన్ (SMAE) క్రింద 60:40 నిష్పత్తిలో ఉన్నది. 2005-06 సం॥లో ఈ ATMA పథకము కర్నూలు, ప్రకాశం, చిత్తూరు, కృష్ణా, శ్రీకాకుళం, కడప, అనంతపురం అను 7 జిల్లాల్లో అమలుపరిచారు. 2006-07లో గుంటూరు, నెల్లూరు జిల్లాలలోనూ, మిగిలిన విజయనగరం, విశాఖపట్నం, తూర్పుగోదావరి మరియు పశ్చిమగోదావరి జిల్లాల్లో 2007-08 సం॥లో అమలుపర్చబడి మొత్తం రాష్ట్రంలోని 13 జిల్లాలలో ఈ ATMA పథకము, ఈ రోజు అమలుపరచబడుచున్నది..

## కార్యక్రమము యొక్క లక్ష్యాలు :

- సమర్థమైన, ఫలవంతమైన, గిరాకీ ననుసరించి సమగ్ర పరిశోధనా మరియు ఆర్థికముగా సుస్థిర ప్రజా విస్తరణ వ్యవస్థ మరియు ప్రసార పద్ధతులను సమర్ధవంతముగా చేయుట.
- ప్రజా విభాగ విస్తరణను సంస్కరించుట, ప్రజావిభాగాన్ని ఫలవతంగా పూర్తి చేయుటకు, సహకరించుటకు అవసరమైననచో దాని స్థానాన్ని తీసుకొనుటకు ప్రైవేటు విభాగాన్ని ప్రోత్సహించుట.
- విస్తరణ కార్యక్రమముకై సమాచార మాధ్యమాల సాంకేతికత సహాయాన్ని పెంపొందించుట.
- వ్యవసాయ విస్తరణ కార్యక్రమాలలో లింగవివక్షతను నిర్మూలించుట.
- రైతుల మరియు విస్తరణ కార్యకర్తల సామర్థ్యాన్ని పెంచుట, వారి కౌశలాలను ఒక స్థాయికి చేర్చుట.
- విస్తరణ పద్ధతి ద్వారా ప్రచారము చేయుటలో నాణ్యతను, సాంకేతికతను అభివృద్ధి చేయుట.
- పరిశోధన (R), విస్తరణలకు (E), రైతులకు (F) మధ్యగల అంతరాన్ని తొలగించుట.

## ఈ కార్యక్రమము యొక్క లాభాలు :

- సమగ్ర సాంకేతిక అభివృద్ధి మరియు బదిలీ పద్ధతిని ప్రోత్సహించుట.
- నిర్ణయాధికారాన్ని వికేంద్రీకరించుట.
- ఆర్థికముగా విస్తరణాకార్యక్రమమును స్థిరీకరించుట
- ప్రణాళికను క్రింది స్థాయి నుండి రూపొందించుట
- సమాచార సాంకేతికత ఉపయోగాన్ని పెంచుట
- సర్వీసులో ఉన్న వారికి ఇచ్చు శిక్షణను నైపుణ్యవంతముగా మార్చుట
- ప్రభుత్వ మరియు ప్రైవేటు భాగస్వామ్యాన్ని ప్రోత్సహించుట
- ముఖ్యమైన సంస్థలను సమర్థవంతముగా చేయుట
- విస్తరణ కార్యక్రమాలను అన్ని ప్రాంతాలకు విస్తరింపచేయుట

## కార్యక్రమానికి మార్గదర్శక సూత్రాలు :

ఈ పథకము దేశమంతా వ్యవసాయ విస్తరణ సంస్కరణలను అమలు చేయుటకు ఉద్దేశింపబడినది. విస్తరణ సంస్కరణలు రాష్ట్రములో చేపట్టుటకు కావలసిన నిధులు అందుబాటులో ఉంచబడును. ఈ సంస్కరణలు వ్యవసాయ విస్తరణకై చేయబడిన నిబంధన చట్టము(PFAE) లో స్థూలముగా చేపట్టబడును. ఇవి సిద్ధపరచిన క్షేత్రాలు, ప్రమాణాలను అనుసరించి, రాష్ట్రము యొక్క విస్తరణ కార్యక్రమము యొక్క విస్తరణ కార్యప్రణాళిక ఆధారముగా నిధులు సమకూర్చబడును.

ATMA అనునది జిల్లా స్థాయి స్వతంత్ర్య సంస్థ. వ్యవసాయ కార్యక్రమములో పాల్గొను వారందరూ దీనిలో సభ్యులుగా ఉంటారు. దీనికి నేరుగా నిధులను సేకరించు అవకాశము కలదు (భారత ప్రభుత్వము, రాష్ట్రాలు, మెంబరు షిప్ ఫీజు దీనివల్ల లాభపడు వారి విరాళములు మొ॥నవి)

ఈ సంస్థ సాంకేతిక కార్యక్రమ సమాచారమును జిల్లా స్థాయికి ప్రచారం చేసే బాధ్యత కలిగి ఉండును. ఇది వ్యవసాయ సంబంధమైన శాఖలు, పరిశోధన సంస్థలు, రైతు సంఘాలు మొ॥లగు వానితో సంబంధము కలిగి ఉండును. KVKలు, ZRSలు వ్యవసాయశాఖ, ఉద్యానవనశాఖ, పశుసంవర్ధకశాఖ, మత్స్యశాఖ, పట్టుశాఖ, మార్కెటింగ్ మొ॥లగు వాటిలో గల పరిశోధన మరియు విస్తరణ యూనిట్లు దీనిలో సభ్యత్వమును పొందును.

ATMA పథకం అమలుకు జిల్లాస్థాయిలో ఒక గవర్నింగ్ బోర్డు(GB) మరియు ఒక మేనేజ్‌మెంట్ కమిటీ(MC), బ్లాక్ స్థాయిలో క్షేత్ర సమాచారము, మరియు సలహా కేంద్రాలు(FIAC) స్థాపించబడినవి. ఇవి సాంకేతిక సలహాదారులు, రైతులతో కూడిన రైతు సలహా సంఘము.(FAC) లచే నడపబడును. ఆహారధాన్యాలకు చెందిన ఫార్మర్ఇంటరెస్ట్ గ్రూపులు(FIG), బ్లాక్‌స్థాయిలో, గ్రామస్థాయిలో ప్రోత్సహించబడి వారి ద్వారా సాంకేతిక పరిజ్ఞానమును విస్తరించుట జరుగును. HRD సహాయము అందించుటకై విస్తరణ కార్యక్రమములో నూతన అంశాను తెల్పుటకై రాష్ట్ర వ్యవసాయ నిర్వహణ మరియు విస్తరణ శిక్షణా సంస్థ (SAMETI) ఈ ప్రాజెక్టు అమలు చేయు రాష్ట్రాలలో స్థాపించపబడినది.

దేశములో విస్తరణ కార్యక్రమములను అమలుచేయుటకు వచ్చు అడ్డంకులను ఎదుర్కొనుటకై భారత ప్రభుత్వము 1-4-2010 నుండి ATMA పథకము యొక్క మార్గర్శక సూత్రాలను రూపొందించినది. ఈ సవరించిన ATMA మార్గదర్శక సూత్రాలలలో ముఖ్యమైన/క్రొత్త అంశాలు క్రింది విధంగా ఉండును.

1. రాష్ట్ర జిల్లా మరియు బ్లాక్ స్థాయులలో నిపుణులు, కార్యకర్తల యొక్క సహాయము.
2. గ్రామస్థాయిలో రైతులకు సహాయపడు అధికారి ద్వారా నూతన కార్యక్రమాలు చేపట్టబడును.
3. ముఖ్యమైన సాధనాలను అందించుటకు SAMETI కి సహాయము చేయబడును
4. రాష్ట్రస్థాయి మంజూరీ కమిటీలకు అధికారులను అప్పగించుట

ఈ సవరించిన మార్గదర్శక సూత్రాలలో భారతప్రభుత్వం, రాష్ట్రప్రభుత్వాలు వేర్వేరు స్థాయిల్లో 758 కొలువుల్లో ఉద్యోగులను నియమించుటకు అవకాశం ఇవ్వబడినది. అంతవరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 579 పోస్టుల యందు నియామకాలు జరుపుటకు అనుమతినిచ్చినది. మొత్తం మంజూరు చేసిన కొలువులతో వేర్వేరు స్థాయిలలో నియామకాలు జరిగినవి.

## వ్యూహాత్మక పరిశోధన మరియు విస్తరణ ప్రణాళిక (SREP) :

ATMA యొక్క పనులలో వ్యూహాత్మక పరిశోధన మరియు విస్తరణ ప్రణాళికను జిల్లాల్లో అమలు చేయుట ఒకటి. వ్యవసాయ కార్యకర్తలతో రైతులతో కూడి, భాగస్వామ్య గ్రామీణ విమర్శనాత్మక సమీక్ష (PRA) వంటి పద్ధతుల ద్వారా SREP సిద్ధపరచబడును. SREPలో భాగముగా ప్రస్తుతము జిల్లాలో ఉన్న వ్యవసాయ పద్ధతులపై గల సమాచారమును వివరణాత్మకముగా విశ్లేషణ చేసి పరిశోధన- విస్తరణలకు మధ్యగల అంతరాన్ని తొలగించును. అది జిల్లాలో పరిశోధన మరియు విస్తరణ కార్యక్రమమునకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చును. అది బ్లాకు/జిల్లాస్థాయిలో కార్యాచరణ పథకాల అభివృద్ధికి మూలము అగును. రాష్ట్రంలోని 13 ATMA జిల్లాలు వాటి వ్యూహాత్మక పరిశోధన మరియు విస్తరణ కార్యక్రమాలను రూపొందించాయి. SREP యొక్క కాలవ్యవధి 5సం॥లే కనుక రాష్ట్రము SREPలను పునఃసందర్శించుట అప్పుడే ప్రారంభించినది.

## రాష్ట్ర విస్తరణ కార్యాచరణ ప్రణాళిక (SEWP) :

SREP యొక్క పరిశోధనా విస్తరణ వ్యూహాలను అనుసరించి బ్లాక్/ జిల్లాస్థాయి కార్యాచరణ ప్రణాళికలు 2016-17 సం॥నకై 13 జిల్లాలలో ATMA యొక్క పునశ్చరణ ప్రణాళికా మార్గదర్శకాలు మరియు వెల ప్రమాణాలు అనుసరించి రూపొందించినవి. రాష్ట్ర విస్తరణ కార్యాచరణ పథకము 2017-18 నకై రూ.4520.80 లక్షల నిధితో రాష్ట్రస్థాయిలో రూపొందించబడినది. ఈ ప్రణాళిక క్రింద అభివృద్ధి పరచిన జిల్లా కార్యాచరణ పథకములను రాజ్యాంగము యొక్క 243ZD ఆర్టికల్ ప్రకారము పునఃసమీక్ష చేయవలెను.

## కెఫెటీరియా ఆఫ్ ఆక్టివిటీస్ :

ఒక్కొక్క కార్యక్రమానికి విలువ ప్రమాణాలు, పరిమితులు కెఫెటీరియాలో రాష్ట్రము, జిల్లా స్థాయిలో వేర్వేరుగా తీసుకోబడు కార్యక్రమాలు ఉండును. రాష్ట్రస్థాయి కార్యక్రమాలో SAMETI విస్తరణ కార్యకర్తలు, రాష్ట్రస్థాయి ప్రదర్శనలు పునఃపరిశీలన మరియు పథకము యొక్క మూల్యాంకనము అను రాష్ట్రస్థాయి శిక్షణా సంస్థలను ప్రోత్సహించునట్టి కార్యక్రమాలు ఉండును.

జిల్లా స్థాయి కార్యక్రమాలు 4 బృందాలుగా విభజించబడినవి. రైతు విజ్ఞానాన్ని అభివృద్ధి పరచు కార్యక్రమాలు, క్షేత్ర సమాచారమును ప్రచారము చేయుట, పరిశోధన- విస్తరణ-రైతు(REF)ల మధ్య పరస్పర సంబంధము, నిర్వహణ ఖర్చులు అనేవి ఉండును. రైతుకు సంబంధించిన కార్యక్రమాల్లో SREP అభివృద్ధి, రైతుల బృందాలను ఒకచోటికి చేర్చుట, రైతుల శిక్షణ, విజ్ఞానాభివృద్ధికి సందర్శనాలు, క్షేత్ర ప్రదర్శనలు అన్నియు రైతుల సామర్థ్యాన్ని పెంచుటకు సాంకేతికత ప్రచారంలో వారికి భాగస్వామ్యం కల్పించుటకు ఉద్దేశించబడినది. క్షేత్ర సమాచార ప్రచార విభాగంలో స్థానిక స్థాయిలో వ్యవసాయ ప్రదర్శనలు, పుస్తకాలు, కరపత్రాల ద్వారా సమాచారాన్ని ప్రచారం చేయుట, ఎలక్ట్రానిక్ పద్ధతిలో సాంకేతిక ప్యాకేజీలను అభివృద్ధి పరచుట చేరినవి. R-E-F కార్యక్రమాలలో స్థానిక స్థాయిలో రైతు-శాస్త్రజ్ఞుల పరస్పర చర్చలు, ఫీల్డ్‌డేస్ మరియు కిసాన్ గోష్ఠీల నిర్వహణ, SREP నుండి వెలువడిన స్థానికస్థాయి పరిశోధనా అంశాలు ఉన్నవి. జిల్లాస్థాయి నిర్వహణ ఖర్చుల క్రింద జిల్లాస్థాయిలో ATMA బ్లాక్ స్థాయిలో క్షేత్ర సమాచారాలు, సలహా కేంద్రాలకు ఆర్థిక సహాయము అందించబడును. కెఫెటీరియాలో చేర్చబడిన అన్ని కార్యక్రమాలకు అగు ఖర్చు రాష్ట్ర జిల్లాస్థాయిలో జరుగు కార్యక్రమాలకు అందుబాటులో ఉన్న నిధుల కంటే ఎక్కువగా ఉండును. SREPలో గుర్తించిన అంతరాల ఆధారంగా ఏఏ కార్యక్రమాలు చేపట్టవలసిందీ రాష్ట్రాలు నిర్ణయించును.

**నిధులకు ఆదాయ వనరు :** 2015-16 సంవత్సరం నుండి ప్రణాళికకు కావలసిన నిధులు కేంద్రం మరియు రాష్ట్రప్రభుత్వాలు 60:40 నిష్పత్తిలో సమకూర్చును. 40% రాష్ట్రవాటా, రాష్ట్రము ఇచ్చు నగదు భాగము లేదా ఇతర ప్రభుత్వేతర సంస్థలు ఇచ్చు పైకము కానీ ఉండును.

**పునఃపరిశీలన మరియు మూల్యాంకనము :** జిల్లా స్థాయిలో ఈ పథకం యొక్క కార్యక్రమాలు ATMA యొక్క గవర్నింగ్ బోర్డు ఆవర్తన పరిధిలో పునఃపరిశీలన చేయును. రాష్ట్రస్థాయిలో ఈ ప్రణాళిక రాష్ట్ర వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి అధ్యక్షతన పనిచేయు ఇంటర్ డిపార్ట్‌మెంటల్ వర్కింగ్ గ్రూపు (IDWG) చేత పునఃపరిశీలన చేయబడును. ఈ పునఃపరిశీలన వివరాలు త్రైమాసిక నివేదికలు, క్షేత్ర పర్యవేక్షణలూ, వర్క్‌షాప్‌లు మొదలగువాటితో కూడి ఉండును. కేఫ్‌టేరియాలో రాష్ట్రస్థాయి కార్యక్రమముగా తృతీయ పక్షం (3వ పార్టీ) చేయు పునఃపరిశీలన మరియు మూల్యాంకనమునకు కూడా ప్రత్యేకమైన అవకాశము కల్పించబడినది. కేంద్రప్రభుత్వం సమాంతర పనఃపరిశీలన మరియు మూల్యాంకనము కూడా నిర్వహించును.

## ఈ ప్రణాళికా అమలునకు ముఖ్యమైన అదనపు మార్గదర్శక సూత్రాలు :

- ATMA కార్యక్రమాలు చేపట్టుటకుKVK భాగస్వామ్యం ఉండును. ఈ కార్యక్రమము క్రింద చేపట్టు విస్తరణ కార్యక్రమాలు KVK కార్యక్రమాలలో చేర్చకూడదు. జిల్లా స్థాయిలో SREP కార్యక్రమాల కంటే KVK రీసర్చ్ కార్యక్రమాలు వేరుగా ఉండేలా ICAR చూడవలెను.
- స్థూల నిర్వహణ కార్యక్రమాలు, వ్యవసాయ మరియు ఇతర రంగాల కొరకు కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిపాదించిన కార్యక్రమాలు. ATMA కార్యక్రమాలతో మిళితమై ఉండవలెను. దీని కొరకై వాటి మధ్య ఉన్న అంతరాలను తొలగించుచూ కార్యక్రమాలను ఫలవంతముగా చేస్తూ ఆశించిన ఫలితాలు లభించునట్లు ఉండవలెను.
- ప్రతి ATMA జిల్లాలో మూలాధార సర్వేలు నిర్వహించవలెను. వాటి ఆధారంగా ప్రణాళిక యొక్క ప్రభావాన్ని మూల్యాంకనము చేయవలెను. ఈ మూలాధార సర్వే వ్యూహాత్మక విస్తరణ పథకము(SREP) లో అంతర్భాగమై ఉండవలెను. ATMA లు చేపట్టు మూలాధార సర్వేలకు తగినంత నిధులు సమకూర్చబడును.
- ఈ కార్యక్రమము క్రింద చేపట్టు వ్యవస్థాగత చట్రము యొక్క అన్ని స్థాయిలతో పంచాయితీ రాజ్ సంస్థలు సంబంధము కలిగివుండునట్లు చూడవలెను.
- రాష్ట్రపంచాయితీ రాజ్‌శాఖ యొక్క కార్యదర్శి IDWG లో సభ్యుడిగా ఉండును.
- ATMA ద్వారా ఆర్థిక సౌలభ్యము గల సరైన ఫలితాలిచ్చిన సాంకేతిక సమాచారాన్ని మాత్రమే ప్రచారము చేయవలెను. ఎందుకంటే అది బీద కుటుంబాలకు మాత్రమే సహాయకారిగా ఉండును.
- ATMA రైతుల పొలంలో జరుగు శాస్త్రీయ పాఠశాలలు KVKల వ్యవసాయ క్లినిక్‌లు, వ్యవసాయ కేంద్రాలకు సమగ్ర విస్తరణ పద్ధతిలో భాగంగా ఉండవలెను.
- ATMA యొక్క ముఖ్య ఉద్దేశ్యము సన్నకారు రైతులకు లాభము చేకూర్చునట్లు ఉండవలెను.
- జిల్లావారీ, తరగతులవారి, భౌతిక, ఆర్థిక లక్ష్యాలు, అనుబంధము-1 మరియు 2లో ఇవ్వబడినవి.

❖ ❖ ❖

# అనుబంధం - 1

## 2017-18 సం॥ నికై SCSP, TSP జనరల్ క్రింద విస్తరణ సంస్కరణల కార్యక్రమాలకు (ఆత్మ) బడ్జెట్ ప్రతిపాదన

( రూ. లక్షలలో )

| క్ర. సం. | పథకము పేరు | మొత్తం బడ్జెట్ | కార్యక్రమం | యూనిట్ | యూనిట్ ఖర్చు | భౌతిక లక్ష్యాలు | | | | ఆర్థిక కేటాయింపు | | | | లబ్ధిపొందు వారి సంఖ్య | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | | జనరల్ | SCSP | TSP | మొత్తం | జనరల్ | SCSP | TSP | మొత్తం | జనరల్ | SCSP | TSP | మొత్తం |
| 1 | ఆత్మ | 4520.800 | శిక్షణలు | Nos | 0.126 | 1774 | 372 | 152 | 2298 | 223.807 | 46.965 | 19.134 | 289.905 | 80926 | 16982 | 6919 | 104826 |
| | | | ప్రదర్శనలు | Nos | 0.040 | 6624 | 1390 | 566 | 8580 | 264.969 | 55.602 | 22.653 | 343.224 | 6682 | 1402 | 571 | 8655 |
| | | | పరిశీలన సందర్శనలు | Nos | 0.525 | 295 | 62 | 25 | 382 | 154.935 | 32.512 | 13.246 | 200.693 | 15440 | 3240 | 1320 | 20000 |
| | | | రైతు సంఘల సమీకరణ | Nos | 0.050 | 811 | 170 | 69 | 1050 | 40.530 | 8.505 | 3.465 | 52.500 | 11981 | 2514 | 1024 | 15520 |
| | | | కిసాన్ మేళాలు | Nos | 1.000 | 21 | 4 | 2 | 27 | 21.076 | 4.423 | 1.802 | 27.300 | 12414 | 2605 | 1061 | 16080 |
| | | | రైతు, శాస్త్రవేత్తల ముఖాముఖి | Nos | 0.200 | 21 | 4 | 2 | 27 | 4.215 | 0.885 | 0.360 | 5.460 | 1054 | 221 | 90 | 1365 |
| | | | ఫీల్డ్ డేస్ | Nos | 0.150 | 276 | 58 | 24 | 357 | 41.341 | 8.675 | 3.534 | 53.550 | 13780 | 2892 | 1178 | 17850 |
| | | | క్షేత్ర పాఠశాలలు | Nos | 0.290 | 139 | 29 | 12 | 180 | 40.288 | 8.454 | 3.444 | 52.187 | 3407 | 715 | 291 | 4413 |
| | | | రైతు మిత్రులు | Nos | 0.060 | 6701 | 1406 | 573 | 8680 | 402.058 | 84.370 | 34.373 | 520.800 | 6701 | 1406 | 573 | 8680 |
| | | | SNO & SAMETI | | | 52 | 11 | 4 | 67 | 203.306 | 42.663 | 17.381 | 263.350 | | | | 0 |
| | | | పరిపాలన మరియు ఇతర కార్యక్రమాల ఖర్చు | | | | | | 0 | 2093.534 | 439.317 | 178.981 | 2711.831 | | | | 0 |
| | | | **మొత్తం** | | | **16712** | **3507** | **1429** | **21648** | **3490.058** | **732.370** | **298.373** | **4520.800** | **152384** | **31977** | **13028** | **197389** |

## అనుబంధం - 2

2017-18 సం॥నికి **SCSP, TSP** జనరల్ క్రింద ఆత్మ (భౌతిక, ఆర్థిక) విస్తరణ సంస్కరణలకు ప్రతిపాదించబడిన జిల్లాలవారీ బడ్జెట్

(రూ. లక్షలలో)

| క్ర.సం. | జిల్లా పేరు | భౌతిక లక్ష్యాలు | | | | | ఆర్థిక లక్ష్యాలు | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | Units | జనరల్ | SCSP | TSP | మొత్తం | జనరల్ | SCSP | TSP | మొత్తం |
| 1 | శ్రీకాకుళం | Nos | 1609 | 337 | 141 | 2087 | 310.734 | 65.320 | 26.650 | 402.704 |
| 2 | విజయనగరం | Nos | 806 | 167 | 68 | 1041 | 155.436 | 32.560 | 13.360 | 201.356 |
| 3 | విశాఖపట్నం | Nos | 1010 | 209 | 88 | 1307 | 193.820 | 41.150 | 16.720 | 251.690 |
| 4 | తూర్పుగోదావరి | Nos | 1812 | 383 | 154 | 2349 | 349.062 | 73.910 | 30.070 | 453.042 |
| 5 | పశ్చిమ గోదావరి | Nos | 1127 | 231 | 96 | 1454 | 230.000 | 47.220 | 19.033 | 297.252 |
| 6 | కృష్ణా | Nos | 1477 | 303 | 120 | 1900 | 306.591 | 63.437 | 26.000 | 397.227 |
| 7 | గుంటూరు | Nos | 1207 | 254 | 104 | 1565 | 232.748 | 49.240 | 20.040 | 302.028 |
| 8 | ప్రకాశం | Nos | 1207 | 254 | 104 | 1565 | 232.748 | 49.240 | 20.040 | 302.028 |
| 9 | నెల్లూరు | Nos | 1207 | 254 | 104 | 1565 | 232.748 | 49.240 | 20.040 | 302.028 |
| 10 | కర్నూలు | Nos | 1098 | 241 | 96 | 1435 | 212.939 | 45.120 | 18.800 | 276.859 |
| 11 | అనంతపురం | Nos | 1098 | 241 | 96 | 1435 | 212.939 | 45.120 | 18.800 | 276.859 |
| 12 | వైయస్ఆర్ కడప | Nos | 1208 | 255 | 101 | 1564 | 232.638 | 49.350 | 20.040 | 302.028 |
| 13 | చిత్తూరు | Nos | 1795 | 367 | 153 | 2315 | 384.350 | 78.800 | 31.401 | 492.352 |
| | యస్ఎన్ఓ & సమేటి | | 52 | 11 | 4 | 67 | 203.31 | 42.66 | 17.38 | 263.35 |
| | మొత్తం | | 16712 | 3507 | 1429 | 21648 | 3490.058 | 732.370 | 298.373 | 4520.800 |